

శ్రీవార్ల ఉత్సవ మూర్తులకు కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

కల్యాణం కమనీయం

కేపీహెచ్‌బీకాలనీ, మే 29 (ఆంధ్రజ్యోతి) : సర్దార్‌పటేల్‌నగర్‌లోని వేంకటేశ్వర స్వామి దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిశాయి. వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య శ్రీవార్ల ఉత్సవ మూర్తులకు కల్యాణం నిర్వహించారు. భక్తులు కనులారా వీక్షించి భక్తితో పరవశించి పోయారు.



పారిశుధ్య కార్మికులకు చీర, సారె పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ సత్యనారాయణ కుటుంబసభ్యులు

పారిశుధ్య కార్మికులకు చీర సారె పంపిణీ

కూకట్‌పల్లి, మే 29 (ఆంధ్రజ్యోతి) : పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివని కూకట్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు అన్నారు. గురువారం కార్పొరేటర్ జూపల్లి నివాసంలో శుభ కార్యక్రమంలో భాగంగా కూకట్‌పల్లి సర్కిల్‌లో పనిచేసే పారిశుధ్య కార్మికులకు తన కుటుంబ సభ్యులతో కలిసి చీర సారె పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, రాత్రింబవళ్లు ఎండా వాన అనకుండా విధులు నిర్వహిస్తూ రోడ్లపై ఉన్న చెత్త ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేస్తున్న కార్మికులను గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. కార్మికులకు ఎప్పుడు ఎలాంటి సహకారం కావాలన్నా తప్పక సాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి కుటుంబీకులు, జీహెచ్‌ఎంసీ కార్మికులు పాల్గొన్నారు.



నాలా పరిసర ప్రాంతాలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహా బేగం

నాలా పరీవాహక ప్రాంతాల పరిశీలన

అల్లాపూర్, మే 29 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సఫ్దర్ నగర్‌లో కార్పొరేటర్ సబీహ బేగం, జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి పర్యటించారు. వర్షాకాలం దృష్ట్యా సఫ్దర్ నగర్ నాలా, పరిసర ప్రాంతాల్లో సమస్యాత్మక ప్రాంతాలను అంచనావేసేందుకు అధికారులు కలియదిరిగారు. ఈ సందర్భంగా మాట్లాడిన కార్పొరేటర్ సబీహ బేగం, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నాలా విస్తరణ పనులను అధికారులు త్వరితగతిన చేపట్టాలని సూచించారు. లేదంటే నాలా పరిసర ప్రాంత ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరే ప్రమాదం ఉందన్నారు. ఈ పర్యటనలో జీహెచ్‌ఎంసీ డి.సి. వంశీకృష్ణ, టీపీఎస్. కిరణ్‌కుమార్, ఎస్.ఎన్.డి.పి. ఏఈ. శ్రీనాథ్ రెడ్డి, డీఈ రాజ్యలక్ష్మి, ఏఈ రంజిత్, స్థానికులు అబ్దుల్ హమీద్, రియాజ్, షేక్ రఫీఖ్, సలీం, అస్లం, మల్లేష్, షఫీ, మహ్మద్ గౌస్ పాల్గొన్నారు.

మోతీనగర్ హౌసింగ్ సొసైటీ ఎన్నికల ఫలితాలు

అల్లాపూర్, మే 29 (ఆంధ్రజ్యోతి): మూసాపేట డివిజన్‌లోని మోతీనగర్ హౌసింగ్ సొసైటీకి బుధవారం జరిగిన ఎన్నికల ఫలితాలు రాత్రి ఆలస్యంగా వెలవడ్డాయి. మొత్తం 407 మంది సభ్యులు గల ఈ సొసైటీకి 25 మంది అభ్యర్థులు పోటీ పడగా అందులోంచి 9 మందికే కార్యవర్గంలో చోటు ఉంది. బుధవారం జరిగిన ఎన్నికల్లో ప్రముఖ వైద్యుడు ఎస్.వి.ప్రసాద్ ప్రెసిడెంట్‌గా, పి.సుధారాణి ఉపాధ్యక్షురాలుగా, సీతారామయ్య కార్యదర్శి, పీఏఎస్. మూర్తి కోశాధికారి, ఎన్. అంజి రెడ్డి, ఆర్. శ్రీనివాసన్, వి.రుక్మిణి, కె.శ్రీనివాస రావు, కె.తులసిదాస్ కార్యవర్గ సభ్యులుగా నియమిస్తూ ఎన్నికల అధికారి ప్రకటించారు.

పెద్దకొడుకు నుంచి రక్షణ కల్పించండి

అమీర్‌పేట, మే 29 (ఆంధ్రజ్యోతి): పెద్దకొడుకు నుంచి రక్షణ కల్పించాలని వృద్ధ దంపతులు పోలీసులను ఆశ్రయించారు. ఎస్ఆర్‌నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అమీర్‌పేట గురుద్వారా సమీపంలో ఎస్.అమర్‌సింగ్ భార్యతో కలిసి నివాసముంటున్నాడు. ప్రైవేట్ సెక్యూరిటీగార్డుగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. పెద్దకుమారుడు జస్బీర్‌సింగ్ ప్రతీ రోజు ఇంటికి వచ్చి తండ్రి అమర్‌సింగ్‌తోపాటు తల్లి మీనాకౌర్‌ను ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న తండ్రికి వైద్యులు స్టంట్ కూడా వేశారు. కత్తెరతో కడుపుపై గాయపరిచాడు. వృద్ధులనే కనికరం లేకుండా తరుచూ దాడులకు పాల్పడుతున్నాడని బాధితులు తెలిపారు. తమతో పాటు చిన్న కుమారుడైన సుఖ్బీర్‌సింగ్‌కు కూడా పెద్దకుమారుడి నుంచి ప్రాణభయం ఉందన్నారు. అతడి నుంచి రక్షణ కల్పించాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మాజీ ప్రేమికురాలికి వేధింపులు

బంజారాహిల్స్, మే 29 (ఆంధ్రజ్యోతి): మాజీ ప్రేమికురాలిని వేధిస్తున్న యువకుడిపై కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మణికొండలో నివసించే యువతి అక్కడే బోటిక్ నిర్వహిస్తుంది. 2024లో అభిలాష్‌తో పరిచయం ఏర్పడింది. ఇద్దరూ కొన్నిరోజులు సహజీవనం చేశారు. అభిలాష్ ప్రతీ విషయానికి ఆమెను బెదిరింపులకు గురిచేస్తుండడంతో వేరుగా ఉంటోంది. అభిలాష్ ఆమెను పలు రకాలుగా వేధించడంతోపాటు నకిలీ ఐడీలతో సోషల్ మీడియాలో ఖాతాలు తెరిచి ఆమె ఫొటోలను స్నేహితులకు పంపిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. ఆమె ఉంటున్న అడ్రస్‌కు ఆహార పదార్థాలు ఆర్డర్లు పెడుతూ బిల్లులు చెల్లించేలా చేస్తున్నాడు. ఈ విషయంపై యువతి అభిలాష్‌ను నిలదీయగా, 'నువ్వు ఎలా పెళ్లి చేసుకుంటావో నేను చూస్తా' అంటూ బెదిరించాడు. యువతి ఫిర్యాదు మేరకు ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పెళ్లి చేసుకోకపోతే చచ్చిపోతా..

- బ్లేడ్‌తో చేయి కోసుకున్న యువకుడు

బంజారాహిల్స్, మే 29 (ఆంధ్రజ్యోతి): పెళ్లి చేసుకోకపోతే చచ్చిపోతా అని బెదిరిస్తూ బ్లేడ్‌తో యువకుడు చేయి కోసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యూసుఫ్‌గూడ లక్ష్మీనరసింహనగర్‌లో నివసించే యువతి ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో అసిస్టెంట్ ఎంఆర్‌డీగా పనిచేస్తుంది. వెంకటగిరిలో నివసించే సమీప బంధువు ఎస్.అరవింద్ రెండు సంవత్సరాలుగా ప్రేమిస్తున్నానంటూ వెంబడించాడు. ఆమె ఒప్పుకోలేదు. పట్టు వదలకుండా వెంబడిస్తుండడంతో ప్రేమను అంగీకరించింది. ఇదే విషయాన్ని యువతి తల్లిదండ్రులకు చెప్పగా వారు వ్యతిరేకించారు. దీంతో తాను పెళ్లి చేసుకోలేనని చెప్పింది. ఈనెల 27న ఆమె ఆస్పత్రిలోని పార్కింగ్‌లో ఉండగా, అరవింద్ అక్కడికి వెళ్లాడు. పెళ్లి చేసుకుంటావా? లేదా? అంటూ ప్రశ్నించాడు. ఆమె కుదరదని చెప్పడంతో తనతో తెచ్చుకున్న బ్లేడ్ తీసి చేతిని కోసుకున్నాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో అతడిని ఆస్పత్రిలో చేర్పించారు. యువతి ఫిర్యాదు మేరకు ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రూ.కోట్ల స్థలానికి ఎసరు?

- హౌసింగ్ బోర్డు స్థలంలో 40 అడుగుల రోడ్డు
- రూ.28 కోట్ల విలువ చేసే స్థలం ప్రైవేటు బిల్డర్‌కు అప్పగించే ప్రయత్నాలు
- ఇక్కడ రోడ్డు వదిలేస్తే రెండెకరాల స్థలం వృథానే
- నిర్లక్ష్యం వీడని అధికారులు



బ్లాకులుగా నిర్మిస్తున్న రెసిడెన్షియల్ ప్రాజెక్టులు ఇవే



రోడ్డు కోసం చూపిస్తున్న రూ.28 కోట్ల విలువ చేసే హౌసింగ్‌బోర్డు స్థలం ఇదే

కేపీహెచ్‌బీకాలనీ, మే 29 (ఆంధ్రజ్యోతి): పైరవీ చేస్తే చాలు. ఎంత విలువైన స్థలం అయినా పువ్వుల్లో పెట్టి ఇచ్చేస్తారా ? కైత్లాపూర్ సమీపంలోని సర్వే నంబర్ 939లో రోడ్డు కోసం సుమారు రూ.28 కోట్లు విలువ చేసే 2800 గజాల స్థలం ఓ ప్రైవేటు బిల్డర్‌కు అప్పనంగా అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఏపీ ప్రభుత్వంతో సన్నిహితంగా ఉండే ఓ బిల్డర్ సర్వే నంబర్ 988లో నాలుగు, ఐదు బ్లాకులుగా రెసిడెన్షియల్ ప్రాజెక్టు కోసం ఈ ఏడాది ఏప్రిల్ 8న జీహెచ్‌ఎంసీ నుంచి అనుమతులు పొందారు. ఆ ప్రాజెక్టుకు దారి మాత్రం హౌసింగ్‌బోర్డుకు ఉన్న రెండు ఎకరాల స్థలం మధ్యలో 40 అడుగుల రోడ్డు చూపడం గమనార్హం. ఆలస్యంగా మేల్కొన్న హౌసింగ్‌బోర్డు అధికారులు జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌ను ఆశ్రయించారు.

రెండు ఎకరాల స్థలం వృథానే

ఉమ్మడి ఏపీహెచ్‌బీలో ఉన్న స్థలం కావడంతో దీనిపై సంబంధిత అధికారులు పెద్దగా దృష్టి సారించకపోవడంతో దీనిపై బడా బిల్డర్లు కన్నేశారు. కైత్లాపూర్ ఆర్వోబీ నుంచి కాముని చెరువు ఆనుకొని ఉన్న స్థలంలో నివాస గృహ సముదాయాలకు శ్రీకారం చుట్టారు. చుట్టూ హౌసింగ్‌బోర్డు స్థలం ఉండటంతో సదరు స్థలంలో నిర్మించే భవనాలకు అనుమతి ఉండదన్న విషయం వారికి ముందే తెలుసు. అధికారులకు ముందే సమాచారం ఇచ్చి అనుమతులకు పోయినట్లు తెలిసింది. జీహెచ్‌ఎంసీ హెడ్ ఆఫీస్ నుంచి అనుమతులు పొందారని సాకుగా చూపించి ఆ ప్రాజెక్టువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అక్కడ రోడ్డు మూసేస్తున్నారని ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్న రెండు అపార్ట్‌మెంట్స్ వాసుల చేత కోర్టును ఆశ్రయించేలా చేయడంలో కూడా ఇక్కడి అధికారులే కీలకంగా వ్యవహరించారన్న ఆరోపణలున్నాయి. జూన్ 11న ఇదే ప్రాంతంలోని ఓ స్థలాన్ని హౌసింగ్‌బోర్డు వేలం వేసేందుకు ప్రకటన జారీ చేశారు. గజం లక్ష రూపాయలుగా నిర్ణయించారు. ప్రస్తుతం రోడ్డు కోసం వదిలేసే స్థలం కనీస ధర లక్ష కాగా గరిష్ఠంగా రూ.2లక్షల వరకు ఉండవచ్చు. 120 అడుగుల రోడ్డుకు ఆనుకొని ఉన్న స్థలం వేలం వేస్తే హాట్‌కేక్‌లా అమ్ముడుపోతుందని అధికారులకు తెలుసు. కానీ దీన్ని ముక్కలుగా చేసి బిల్డర్లు, కబ్జా దారులకు మేలు చేసేందుకు హౌసింగ్‌బోర్డులో కుట్ర జరుగుతుందా అనే అనుమానాలు లేకపోలేదు. ప్రస్తుతం కోర్టుమెట్లు ఎక్కిన వారికి సకాలంలో ఆన్సర్ ఇవ్వకుండా జాప్యం జరిగిందన్న ఆరోపణలు ఉన్నాయి. సదరు భవన నిర్మాణ దారుడి అనుమతులు రద్దు చేయలేక ఏదో సాకు చూపించి హౌసింగ్‌బోర్డు స్థలాన్ని జీహెచ్‌ఎంసీకి అప్పగించే కుట్ర జరుగుతుందనే వార్త షికార్లు కొడుతోంది. ఇదే జరిగితే రూ.100 కోట్లు విలువ చేసే స్థలాలను ఇన్‌డైరెక్ట్‌గా కబ్జాదారులకు అప్పగించినట్లే.

> హౌసింగ్‌బోర్డు స్థలంలో రోడ్డు చూపించి రెసిడెన్షియల్ ప్రాజెక్టుకు జీహెచ్‌ఎంసీ నుంచి అనుమతి పొందింది వాస్తవమే. దీనిపై కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు కూడా చేశాం. రోడ్డు క్లోజ్
>
> **కోర్టు పరిధిలో ఉంది**
>
> చేసేందుకు మేము పనులు ప్రారంభించే క్రమంలో స్థానికంగా నివాసం ఉండేవారు కోర్టుకు వెళ్లారు. జూన్ 10న హియరింగ్‌కు వస్తుంది.. అక్కడ ఇచ్చే తీర్పుకు అనుగుణంగా తదుపరి కార్యచరణ ఉంటుంది.
>
> *- కిరణ్‌బాబు, ఈఈ, వెస్ట్రన్ డివిజన్, టీజీహెచ్‌బీ*

శాఖల మధ్య సమన్వయం ఏది?

ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన అధికారులు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. మూడు నెలల క్రితం అధికారుల కళ్లుగప్పి అనుమతి పొందిన బిల్డర్‌పై యాక్షన్ తీసుకోవడంలో తాత్సారం చేయడం వెనక ఉన్న మతలబేంటి? జీహెచ్‌ఎంసీ మూసాపేట్ సర్కిల్, టీజీహెచ్‌బీ వెస్ట్రన్ డివిజన్ అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

పీజేఆర్‌నగర్‌లో సీసీరోడ్డు పనుల పరిశీలన



సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, మే29 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్‌నగర్ కాలనీలో రూ.15లక్షల నిధులతో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను గురువారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పరిశీలించారు. కాలనీలో ఇళ్లు తక్కువ ఎత్తులో ఉండటం వల్ల రోడ్డు నిర్మిస్తే హైట్ పెరిగి వర్షాకాలంలో ఇబ్బందవుతుందని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన కార్పొరేటర్ వరదనీరు ఇండ్లలోకి చేరకుండా తగు జాగ్రత్తలు తీసుకొని సీసీరోడ్డు నిర్మించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, సీసీరోడ్డు పనులు నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈ శ్రావణి, సమ్మారెడ్డి, మల్లేష్, ముజీబ్, ఫారూఖ్, ఖలీమ్, శ్రీను, వర్క్‌ఇన్‌స్పెక్టర్ రవి కుమార్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

జైహింద్ సభకు తరలివెళ్లిన నాయకులు



సభకు తరలివెళ్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు

హైదర్‌నగర్, మే29 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ నుండి జైహింద్ సభకు కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి తరలివెళ్లారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఆపరేషన్ సిందూర్‌ను రాజకీయంగా వాడుకుంటున్న బీజేపీని ఎండగట్టడం, భారత్-పాకిస్థాన్ కాల్పుల విరమణపై ట్రంప్ వ్యాఖ్యలకు మౌనంగా ఉన్న ప్రధాని తీరును విమర్శించడం, సైనికులకు సంఘీభావం తెలపడమే లక్ష్యంగా ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు సీఎం రేవత్ రెడ్డి సభకు పెద్దసంఖ్యలో తరలివెళ్లారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రేమిస్తున్నాను.. నాకు నువ్వు కావాలి

గృహిణికి వ్యక్తి మెస్సేజ్: కేసు నమోదు

బంజారాహిల్స్, మే 29 (ఆంధ్రజ్యోతి): 'ప్రేమిస్తున్నాను.. నాకు నువ్వు కావాలి' అంటూ గృహిణికి మెస్సేజ్ పెట్టిన వ్యక్తిపై కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీనగర్‌కాలనీ ప్రగతినగర్‌లో నివసించే గృహిణి బంజారాహిల్స్ రోడ్డు నెంబర్.10లో బోటింగ్ నిర్వహిస్తుంది. ఈమె కుమారుడు జూబ్లీహిల్స్‌లోని పాఠశాలలో చదువుతున్నాడు. ఈయనతో అదే పాఠశాలలో చదువుతున్న దీక్షిత్ అనే విద్యార్థి తరచూ ఫోన్‌లో మాట్లాడేవాడు. గృహిణి కుమారుడికి దీక్షిత్ తండ్రి మురళి నెంబర్‌తో ఫోన్ చేసేవాడు. కొన్నిరోజుల తర్వాత మురళి గృహిణికి ఫోన్ చేస్తూ దీక్షిత్ చదువు గురించి మాట్లాడేవాడు. ఈనెల 17న ఆమె విధులు ముగించుకొని ఇంటికి వస్తుండగా మురళి అడ్డుపడి మాట్లాడేందుకు ప్రయత్నించాడు. తప్పించుకున్న గృహిణి అతడి ఫోన్ నెంబర్‌ను బ్లాక్ చేసింది. మరుసటి రోజు మురళి ఆమెను కలిసి మరోసారి ఇబ్బంది పెట్టను అని చెప్పడంతో అన్ బ్లాక్ చేసింది. కాగా, ఈనెల 27న ఆమె ఫోన్‌కు 'నేను నిన్ను ప్రేమిస్తున్నాను.. నాకు నువ్వు కావాలి' అంటూ మురళి ఇంగ్లిష్‌లో మెస్సేజ్ పెట్టినట్లు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. మురళిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మహిళను దూషించిన ముగ్గురిపై కేసు

బంజారాహిల్స్, మే 29 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనం పార్కింగ్ విషయంలో మహిళను దూషించిన ముగ్గురిపై కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యూసుఫ్‌గూడ బస్తీలో నివసించే ఫరా ప్రైవేట్ ఉద్యోగి. ప్రతీ రోజు ఆమె తన ద్విచక్ర వాహనాన్ని ఇంటి ఎదుట పార్కింగ్ చేస్తుంది. ఈనెల 25న ఈ విషయమై ప్రభాకర్ పల్లె, మంజుల, మోహన్‌తో గొడవ జరిగింది. ప్రభాకర్, మంజుల రెచ్చిపోయి ఫరాను దుర్భాషలాడారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమంగా మద్యం విక్రయం: ఇద్దరిపై కేసు

పేట్‌బషీరాబాద్, మే29(ఆంధ్రజ్యోతి) : అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిపై పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... జీడిమెట్లలోని వెన్నెలగడ్డ, జయరామ్‌నగర్‌ల్లో ఇంట్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 36 లీటర్ల వివిధ బ్రాండ్లకు చెందిన మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొని వీరిపై కేసు నమోదు చేశారు.

బీఆర్ఎస్ నాయకుడి ముందస్తు అరెస్ట్

దుండిగల్, మే 29 (ఆంధ్రజ్యోతి) : బాచుపల్లిలో జరిగిన జైహింద్ సభకు ఆటంకం కలిగిస్తారనే సమాచారంతో దుండిగల్ పోలీసులు బీఆర్ఎస్ నేతలను ముందస్తు అరెస్ట్ చేశారు. దుండిగల్ తండాకు చెందిన బీఆర్ఎస్వీ నాయకుడు కొర్ర ప్రవీణ్‌నాయక్‌ను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేయించడం కాదని, త్వరలోనే ప్రజలే వారిని అడ్డుకునే రోజులు దగ్గర పడ్డాయన్నారు. సభ అనంతరం పోలీసులు ప్రవీణ్‌నాయక్‌ను సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

మిథనాల్‌ను దుర్వినియోగం చేయొద్దు

పేట్‌బషీరాబాద్,మే29(ఆంధ్రజ్యోతి): మిథనాల్‌ను దుర్వినియోగం చేయొద్దని మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ అధికారి షేక్ ఫయాజుద్దీన్ అన్నారు. రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ ఆదేశాల మేరకు జీడిమెట్ల డివిజన్ జయరామ్ నగర్‌లోని జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో మిథనాల్ లైసెన్స్‌దారులతో ఆయన గురువారం సమావేశమయ్యారు. మిథనాల్‌ను నిలువ చేసే విధానం, సరఫరా చేసే విధానం, దుర్వినియోగం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి షేక్ ఫయాజుద్దీన్ వివరించారు. మిథనాల్ వల్ల గతంలో జరిగిన ప్రమాదాలు, మరణాలను వారికి తెలియజేశారు. ఎవరికి బడితే వారికి మిథనాల్ అందుబాటులో లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ఎక్కడపడితే అక్కడ వ్యర్థాలు?

- రోడ్లు, చెరువులు, పార్కులు, క్రీడా ప్రాంగణాలు, శ్మశాన వాటికల వద్ద పడేస్తున్న మట్టికుప్పలు
- కుర్చీలకే పరిమితం అవుతున్న అధికారులు



కాముని చెరువును ఆనుకోని సబ్దనగర్ రోడ్డువైపు భవన నిర్మాణ వ్యర్థాలు



కైత్లాపూర్ ఆర్వోబీ కింద రోడ్డు వెంబడి భవన నిర్మాణ వ్యర్థాలు

కేపీహెచ్‌బీకాలనీ, మే 29 (ఆంధ్రజ్యోతి) : భవన నిర్మాణ వ్యర్థాలను ఇష్టారాజ్యంగా రోడ్లు, చెరువులు, పార్కులు, క్రీడా ప్రాంగణాలు, శ్మశాన వాటికల వద్ద పడేస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. మూసాపేట్ సర్కిల్ బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కైత్లాపూర్ మెయిన్ రోడ్డు, కాముని చెరువు వెంట సబ్దర్‌నగర్ వెళ్లే రోడ్డు, కైత్లాపూర్ ఆర్వోబీ కింద రోడ్ల వెంబడి భవన నిర్మాణ వ్యర్థాలను కుప్పలు కుప్పలుగా డంపింగ్ చేస్తున్నారు. ఏఎంవోహెచ్ క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉన్నా ఆయన కార్యాలయానికే పరిమితం అవుతుండటంతో కింది స్థాయి సిబ్బంది చూసీచూడనట్లు వదిలేస్తున్నారన్న ఆరోపణలు విన్పిస్తున్నాయి.

ట్రాక్టర్లు, టిప్పర్లను సీజ్ చేసి కేసు పెట్టే అధికారం ఉన్నా.. అధికారులు ఇవేవీ పట్టించుకోకుండా కుర్చీలకే పరిమితం అవుతున్నారు. క్షేత్రస్థాయిలో ఉండే సిబ్బందికి ఎంతో కొంత పుచ్చుకొని వ్యర్థాలను రోడ్ల వెంబడి పడేస్తున్నారని పరిసర ప్రాంత వాసులు చెబుతున్నారు. ఇకనైనా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తే భవన నిర్మాణ వ్యర్థాలను అరికట్టవచ్చని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.

కారు బీభత్సం.. తప్పిన ప్రమాదం



స్తంభాన్ని ఢీకొన్న కారు

హైదర్‌నగర్, మే29 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధి వివేకానందనగర్‌లో బుధవారం అర్ధరాత్రి కారు బీభత్సం సృష్టించింది. వివేకానందనగర్ చిత్తారమ్మ దేవాలయం వైపు నుండి నిస్సాన్ సన్నీ కారు వేగంగా వెళ్తూ అదుపుతప్పి వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ ప్రహరీని అనుకుని ఉన్న విద్యుత్ స్తంభాన్ని అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో స్తంభం విరిగిపోయింది. కారులో బెలూన్లు తెరుచుకోవడంతో డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తికి ఎటువంటి గాయాలు కాలేదని స్థానికులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తి కారును అక్కడే వదిలేసి పరారయ్యాడు. సమాచారం అందుకున్న విద్యుత్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని స్తంభాన్ని మార్చి విద్యుత్‌ను పునరుద్ధరించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు అతివేగమే ఈ ప్రమాదానికి కారణమై ఉండవచ్చని ఆ దిశగా దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డుదాటుతున్న మహిళను ఢీకొన్న బైక్

చికిత్స పొందుతూ మృతి



మృతిచెందిన మహిళ

హైదర్‌నగర్, మే29 (ఆంధ్రజ్యోతి): రోడ్డు దాటుతున్న మహిళను వేగంగా వచ్చిన ద్విచక్రవాహనం ఢీ కొనడంతో తీవ్ర గాయాలపాలైన ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందింది. కూకట్‌పల్లి ఎల్లమ్మ బండలో భీమయ్య, భార్య బాల కిష్టమ్మ నివాసం ఉంటున్నారు. భార్య కేపీహెచ్‌బీ కాలనీలోని ఓ హాస్టల్ పనిచేస్తుంది. గురువారం ఉదయం పని నిమిత్తం ఎల్లమ్మబండ నుండి కేపీహెచ్‌బీ కాలనీకి వచ్చి రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన ద్విచక్రవాహనం ఆమెను ఢీకొట్టింది. తీవ్ర గాయాలపాలైన బాల కిష్టమ్మను సమీపంలోని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందింది. మృతిరాలి భర్త ఫిర్యాదు మేరకు ద్విచక్రవాహనం నడుపుతున్న సైఫ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ అదృశ్యం



రాజమ్మ(ఫైల్)

ఖైరతాబాద్, మే 29 (ఆంధ్రజ్యోతి): మహిళ అదృశ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖైరతాబాద్ ఇందిరానగర్ కాలనీలో నివాసముండే ఫాతిమా అలియాస్ రాజమ్మ(43) ఈనెల 22న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆమె కుమారుడు బాబు ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫాతిమా 5 అడుగుల ఎత్తు, నల్లటి రంగులో ఉంటుందని, తెలుగు, హిందీ మాట్లాడుతుందని, ఇంటి నుంచి వెళ్లిన సమయంలో ఆకు పచ్చ రంగు చీర ధరించి ఉన్నదని ఎస్ఐ శ్రీరాములు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్‌లో గాని, 9912820552లో గాని సంప్రదించాలని పోలీసులు సూచించారు.

ఫోన్‌పే పేరుతో మోసం

అమీర్‌పేట, మే 29 (ఆంధ్రజ్యోతి): ఫోన్‌పే పేరుతో ఓ వ్యక్తి విద్యార్థిని మోసం చేశాడు. రూ.10 వేలు నగదు తీసుకుని ఉడాయించాడు. ఈ సంఘటన ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం గోపన్నపల్లికి చెందిన అల్లాడి శివశంకరవరప్రసాద్ ఎస్ఆర్‌నగర్‌లోని లక్ష్య కళాశాలలో సీఏ చదువుతున్నాడు. శ్రీ రాజరాజేశ్వరీ బాయ్స్ హాస్టల్లో ఉంటున్న ప్రసాద్ స్థానికంగా ఉన్న కెనరా బ్యాంక్ ఏటీఎం సెంటర్‌కు వెళ్లి రూ.10వేలు డ్రా చేసుకున్నాడు. ఈ క్రమంలో గుర్తుతెలియని వ్యక్తి వచ్చి తన ఏటీఎం కార్డు పనిచేయడం లేదని, అత్యవసరంగా డబ్బు అవసరపడిందని, రూ.10 వేలు ఇస్తే ఫోన్ పే చేస్తానని నమ్మించాడు. ఫోన్‌పే లావాదేవి జరిగినట్లు ఓ మెసేజ్ చూపించి ప్రసాద్ వద్ద నగదు తీసుకుని వెళ్లిపోయాడు. తర్వాత ఫోన్‌పేలో డబ్బుల కోసం చూడగా కనిపించకపోవడంతో మోసపోయానని గ్రహించి ఎస్ఆర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. డబ్బులు తీసుకున్న వ్యక్తి హెల్మెట్, మాస్క్ ధరించి ఉన్నట్లు తెలిపాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గంజాయి స్వాధీనం

యూసుఫ్‌గూడ, మే 29 (ఆంధ్రజ్యోతి): మధురానగర్ పోలీసులు ఇద్దరు వ్యక్తుల నుంచి ఒక గ్రాము గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కార్మికనగర్‌కు చెందిన షేక్ సోహెల్, జవహర్‌నగర్‌కు చెందిన బోయిన్ సతీష్ యూసుఫ్‌గూడ బస్తీ సులబ్ కాంప్లెక్స్ వద్ద అనుమానాస్పదంగా రాత్రి గస్తీ తిరుగుతున్న పోలీసులకు తారసపడ్డారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని విచారించగా, గంజాయి తాగుతున్నామని అంగీకరించారు. దీంతో వారి నుంచి ఒక గ్రామ్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, మే 29 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోట 13, వంకాయ 18, బెండకాయ 35, పచ్చి మిర్చి 35, బజ్జి మిర్చి 28, కాకరకాయ 38, బీరకాయ 45, క్యాబేజీ 13, బీన్స్ 85, క్యారెట్ 31, గోబి పువ్వు 23, దొండకాయ 15, చిక్కుడు కాయ 65, గోరు చిక్కుడు 35, బీట్‌రూట్ 17, క్యాప్సికం 45, ఆలుగడ్డ 24, కీర 23, దోసకాయ 15, సొరకాయ 12, పొట్లకాయ 23, కంద 65, ఉల్లిపొరక 60, ఉల్లిగడ్డ 19, మామిడి కాయ 15-20, అరటికాయ 9-11, చామగడ్డ 35, ముల్లంగి 4-5, చిలగడ దుంప 26, గుమ్మడికాయ 25, నిమ్మకాయలు 60-70, మునగ కాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 85, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



సమావేశంలో మాట్లాడుతున్న షేక్ ఫయాజుద్దీన్

మిథనాల్‌ను దుర్వినియోగం చేయొద్దు

పేట్‌బషీరాబాద్, మే 29 (ఆంధ్రజ్యోతి): మిథనాల్‌ను దుర్వినియోగం చేయొద్దని మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ అధికారి షేక్ ఫయాజుద్దీన్ అన్నారు. రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ ఆదేశాల మేరకు జీడిమెట్ల డివిజన్ జయరామ్ నగర్‌లోని జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో మిథనాల్ లైసెన్స్‌దారులతో ఆయన గురువారం సమావేశమయ్యారు. మిథనాల్‌ను నిలువ చేసే విధానం, సరఫరా చేసే విధానం, దుర్వినియోగం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి షేక్ ఫయాజుద్దీన్ వివరించారు. మిథనాల్ వల్ల గతంలో జరిగిన ప్రమాదాలు, మరణాలను వారికి తెలియజేశారు. ఎవరికి బడితే వారికి మిథనాల్ అందుబాటులో లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. త్వరలో ప్రత్యేక బృందాలు మిథనాల్ యూనిట్లలో ఆకస్మిక తనిఖీలు చేస్తాయని, నియమ నిబంధనలు పాటించని యూనిట్లపై కఠిన చర్యలు తీసుకొని, వారి లైసెన్సులను రద్దు చేస్తామని షేక్ ఫయాజుద్దీన్ అన్నారు. ఈ సమావేశానికి 50 మందికి పైగా మిథనాల్ లైసెన్స్ దారులు హాజరు కాగా, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె. మాధవయ్య, జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ నర్సిరెడ్డి, మిథనాల్ యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

గాజులరామారం టౌన్‌ప్లానింగ్ అధికారి బదిలీ

కుత్బుల్లాపూర్, మే 29 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారి తుల్జాసింగ్ కూకట్‌పల్లి సర్కిల్ కు బదిలీ అయ్యారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న సోమేష్‌ను గాజులరామారం సర్కిల్‌కు బదిలీ చేశారు. అయితే ఇరువురు శుక్రవారం బాధ్యతలు తీసుకోనున్నట్లు సమాచారం.



ఇసుకతో ప్రమాదాలు

రోడ్డుపై ఇసుక పేరుకపోయి వాహనదారులు జారి పడుతున్నారు. గాజులరామారంలోని చిత్తారమ్మ ఆలయం రోడ్డులో కురిసిన వర్షానికి పై నుంచి వరద నీరు వచ్చి రోడ్డుపై ఇసుక మేట వేసింది. ఈ రోడ్డుపై ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు ఇసుకలో జారి పడుతున్నారు. అధికారులు స్పందించి ఇసుకను తొలగించి ప్రమాదాలను నివారించాలని స్థానికులు కోరుతున్నారు.

గాజులరామారం, మే 29 (ఆంధ్రజ్యోతి)



బ్లాకులుగా నిర్మిస్తున్న రెసిడెన్షియల్ ప్రాజెక్టులు



రోడ్డు కోసం చూపిస్తున్న రూ.28 కోట్ల విలువ చేసే స్థలం

రూ. కోట్ల స్థలానికి ఎసరు?

- హౌసింగ్‌బోర్డు స్థలంలో ప్రైవేట్ ప్రాజెక్ట్‌కు 40 అడుగుల రోడ్డు
- రూ.28 కోట్ల విలువ చేసే స్థలం ప్రైవేటు బిల్డర్‌కు అప్పగించే ప్రయత్నాలు

కేపీహెచ్‌బీకాలనీ, మే 29 (ఆంధ్రజ్యోతి): పైరవీ చేస్తే చాలు. ఎంత విలువైన స్థలం అయినా పువ్వుల్లో పెట్టి ఇచ్చేస్తారా ? కైత్లాపూర్ సమీపంలోని సర్వే నంబర్ 939లో రోడ్డు కోసం సుమారు రూ.28 కోట్లు విలువ చేసే 2800 గజాల స్థలం ఓ ప్రైవేటు బిల్డర్‌కు అప్పనంగా అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఏపీ ప్రభుత్వంతో సన్నిహితంగా ఉండే ఓ బిల్డర్ సర్వే నంబర్ 988లో నాలుగు, ఐదు బ్లాకులుగా రెసిడెన్షియల్ ప్రాజెక్టు కోసం ఈ ఏడాది ఏప్రిల్ 8న జీహెచ్‌ఎంసీ నుంచి అనుమతులు పొందారు. ఆ ప్రాజెక్టుకు దారి మాత్రం హౌసింగ్‌బోర్డుకు ఉన్న రెండు ఎకరాల స్థలం మధ్యలో 40 అడుగుల రోడ్డు చూపడం గమనార్హం. ఆలస్యంగా మేల్కొన్న హౌసింగ్‌బోర్డు అధికారులు జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌ను ఆశ్రయించారు.

రెండు ఎకరాల స్థలం వృథానే

ఉమ్మడి ఏపీహెచ్‌బీలో ఉన్న స్థలం కావడంతో దీనిపై సంబంధిత అధికారులు పెద్దగా దృష్టి సారించకపోవడంతో దీనిపై బడా బిల్డర్లు కన్నేశారు. కైత్లాపూర్ ఆర్వోబీ నుంచి కాముని చెరువు ఆనుకొని ఉన్న స్థలంలో నివాస గృహ సముదాయాలకు శ్రీకారం చుట్టారు. చుట్టూ హౌసింగ్‌బోర్డు స్థలం ఉండటంతో సదరు స్థలంలో నిర్మించే భవనాలకు అనుమతి ఉండదన్న విషయం వారికి ముందే తెలుసు. అధికారులకు ముందే సమాచారం ఇచ్చి అనుమతులకు పోయినట్లు తెలిసింది. జీహెచ్‌ఎంసీ హెడ్ ఆఫీస్ నుంచి అనుమతులు పొందారని సాకుగా చూపించి ఆ ప్రాజెక్టువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అక్కడ రోడ్డు మూసేస్తున్నారని ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్న రెండు అపార్‌మెంట్స్ వాసుల చేత కోర్టును ఆశ్రయించేలా చేయడంలో కూడా ఇక్కడి అధికారులే కీలకంగా వ్యవహరించారన్న ఆరోపణలున్నాయి. జూన్ 11న ఇదే ప్రాంతంలోని ఓ స్థలాన్ని హౌసింగ్‌బోర్డు వేలం వేసేందుకు ప్రకటన జారీ చేశారు. గజం లక్ష రూపాయలుగా నిర్ణయించారు. ప్రస్తుతం రోడ్డు కోసం వదిలేసే స్థలం కనీస ధర లక్ష కాగా గరిష్ఠంగా రూ.2లక్షల వరకు ఉండవచ్చు. 120 అడుగుల రోడ్డుకు ఆనుకొని ఉన్న స్థలం వేలం వేస్తే హాట్‌కేక్‌లా అమ్ముడుపోతుందని అధికారులకు తెలుసు. కానీ దీన్ని ముక్కలుగా చేసి బిల్డర్లు, కబ్జాదారులకు మేలు చేసేందుకు హౌసింగ్‌బోర్డులో కుట్ర జరుగుతుందా అనే అనుమానాలు లేకపోలేదు. ప్రస్తుతం కోర్టుమెట్లు ఎక్కిన వారికి సకాలంలో ఆన్సర్ ఇవ్వకుండా జాప్యం జరిగిందన్న ఆరోపణలు ఉన్నాయి. సదరు భవన నిర్మాణదారుడి అనుమతులు రద్దు చేయలేక ఏదో సాకు చూపించి హౌసింగ్‌బోర్డు స్థలాన్ని జీహెచ్‌ఎంసీకి అప్పగించే కుట్ర జరుగుతుందనే వార్త షికార్లు కొడుతోంది. ఇదే జరిగితే రూ.100 కోట్లు విలువ చేసే స్థలాలను ఇన్‌డైరెక్ట్‌గా కబ్జాదారులకు అప్పగించినట్లే.

శాఖల మధ్య సమన్వయం ఏది?

ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన అధికారులు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. మూడు నెలల క్రితం అధికారుల కళ్లు గప్పి అనుమతి పొందిన బిల్డర్‌పై యాక్షన్ తీసుకోవడంలో తాత్సారం చేయడం వెనక ఉన్న మతలబేంటి? జీహెచ్‌ఎంసీ మూసాపేట్ సర్కిల్, టీజీహెచ్‌బీ వెస్టర్న్ డివిజన్ అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

కోర్టు పరిధిలో ఉంది

హౌసింగ్‌బోర్డు స్థలంలో రోడ్డు చూపించి రెసిడెన్షియల్ ప్రాజెక్టుకు జీహెచ్‌ఎంసీ నుంచి అనుమతి పొందింది వాస్తవమే. దీనిపై కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు కూడా చేశాం. రోడ్డు క్లోజ్ చేసేందుకు మేము పనులు ప్రారంభించే క్రమంలో స్థానికంగా నివాసం ఉండేవారు కోర్టుకు వెళ్లారు. జూన్ 10న విచారణకు వస్తుంది.. అక్కడ ఇచ్చే తీర్పుకు అనుగుణంగా తదుపరి కార్యాచరణ ఉంటుంది.

- కిరణ్‌బాబు, ఈఈ వెస్ట్రన్ డివిజన్, టీజీహెచ్‌బీ

దుర్వాసన వస్తున్నా పట్టించుకోరా?

- రోడ్డుపై నెలల కొద్దీ నిలుస్తున్న మురుగు
- వర్షం వస్తే సమస్య మరింత జటిలం
- పరిష్కరించాలని అధికారులకు వీఎస్ఆర్ అపార్టుమెంట్‌వాసుల వినతి



రోడ్డుపై పేరుకుపోయిన మట్టి, మురుగు నీరు

గాజులరామారం, మే 29 (ఆంధ్రజ్యోతి) : రోడ్డుపై మురుగు నీరు నెలలు కొద్దీ నిలిచి దుర్వాసన వస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గాజులరామారం గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గాజులరామారం చౌరస్తా నుంచి షాపూర్‌నగర్ వెళ్లే రోడ్డులో వీఎస్ఆర్ అపార్టుమెంట్ ముందు, హెచ్‌పీ పెట్రోల్ బంక్ ముందు మురుగు నీరు నిలుస్తుండటంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. వర్షం వస్తే, పై నుంచి వచ్చే వరద నీరు ఈ రెండు ప్రాంతాల్లో చేరి మోకాలు లోతు వరకు వర్షపు నీరు రోడ్డుపైనే ఉంటోంది. దీంతో రెండు, మూడు రోజుల వరకు ఆ మార్గంలో వెళ్లే వాహదారులతో పాటు వీఎస్ఆర్ అపార్టుమెంట్ వాసులు అవస్థలు పడుతున్నారు. రోడ్డుపై ఉన్న మ్యాన్‌హోళ్ల నుంచి నిత్యం మురుగు నీరు పొంగి పొర్లుతోందని, దీంతో అపార్టుమెంట్ నుంచి బయట అడుగుపెట్టలేక పోతున్నామని అపార్టుమెంట్‌వాసులు వాపోతున్నారు. అధికారులకు ఈ సమస్యపై ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. అధికారులు ప్రణాళికాబద్ధంగా కొత్త రోడ్డును వేయకపోవడంతో వర్షపు నీరు, మురుగు నీరు పక్కనే ఉన్న నాలాలోకి వెళ్లకపోవడంతో సమస్య వస్తున్నదని చెప్తున్నారు. గత కొన్నేళ్లు ఈ సమస్య ఉన్నా. అధికారుల మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.

ఇసుక మేటతో ప్రమాదాలు

వర్షం వచ్చిన ప్రతిసారీ గాజులరామారం గ్రామ చౌరస్తా నుంచి వర్షపు నీరు వీఎస్ఆర్ అపార్టుమెంట్ మీదుగా నాలాలో కలుస్తుంది. అయితే, వర్షపు నీటితో పాటు రోడ్డుపై ఉన్న ఇసుక కొట్టుకు వచ్చి, రోడ్డుపై 200 మీటర్ల మేర మేట వేస్తుండటంతో వాహనదారులు జారి పడిపోతున్నారు. వర్షం నీరు రోడ్డుపై నిల్వ ఉండటం వల్ల ఎక్కడ ఇసుక మేట ఉందో తెలియక మహదేవపురం నుంచి గాజులరామారం చౌరస్తా మీదుగా వచ్చే ద్విచక్ర వాహనాలు, ఆటోలు ప్రమాదాలకు గురైన ఘటనలు జరిగాయని గాజులరామారం గ్రామస్తులు చెప్తున్నారు.

ఫిర్యాదు చేసినా ఫలితం లేదు



అధికారులకు మురుగు నీటి సమస్యల గురించి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. మా అపార్టుమెంట్‌లో అనేక కుటుంబాలు ఉంటున్నాయి. రోడ్డుపై దుర్వాసన వస్తుండటంతో ఇంటి నుంచి బయట అడుగు పెట్టలేకపోతున్నాం. అధికారులు రోడ్డుపైకి మురుగు నీరు ఎక్కడి నుంచి వస్తుందో తెలుసుకొని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నా.

- రాధాకిషన్, వీఎస్ఆర్ అపార్టుమెంట్ వాసి

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయండి

- వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు రానీయొద్దు
- జంట సర్కిళ్ల అధికారులకు ఎమ్మెల్యే వివేకానంద్ ఆదేశం



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్, మే 29 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి, పెండింగ్ పనులపై ఆయన గురువారం ఉప కమిషనర్లు, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు సిబ్బందిని సమాయత్తం చేసి అధికారులు సమన్వయంతో పని చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. వివిధ కాలనీలు, బస్తీల్లో కొనసాగుతున్న డ్రైనేజీ, రోడ్డు పనులను సత్వరం పూర్తి చేయాలన్నారు. వివిధ ప్రాంతాలలో ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. జంట సర్కిళ్ల పరిధిలోని శ్రీనివాస్‌నగర్, కళావతినగర్, పద్మానగర్ ఫేజ్-1 తదితర ప్రాంతాల్లోని శ్మశాన వాటికలను మోడల్ గ్రేవ్ యార్డులుగా ఆధునీకరించాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో కమ్యూనిటీ హాళ్లను నిర్మించాలని, జగద్గిరిగుట్ట ఔట్ పోస్టు వద్ద ట్రాఫిక్ సిగ్నళ్లను ఏర్పాటు చేయాలని, చివరి బస్టాండ్‌లో ప్రజలకు విశ్రాంతి భవనాలను నిర్మించాలని అధికారులతో ఎమ్మెల్యే అన్నారు. రద్దీగా ఉండే చింతల్ మెయిన్ రోడ్డులో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని, పాపయ్యయాదవ్ నగర్ నుంచి బాలానగర్ వైపు వెళ్లే నాలా విస్తరణ చేపట్టాలన్నారు. అర్హులందరికీ రాజీవ్ యువ వికాసం పథకం మంజూరయ్యేలా చూడాలన్నారు. సమావేశంలో ఉప కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డి, కార్పొరేటర్లు జగన్, విజయ్‌శేఖర్‌గౌడ్, మంత్రి సత్యనారాయణ, రషీదామహ్మద్ రఫీ, మాజీ కార్పొరేటర్లు సురేష్‌రెడ్డి, కేఎం గౌరీష్, ఈఈలు లక్ష్మిగణేష్, కిష్టప్ప, డీఈలు పాపమ్మ, శిరీష, రూపాదేవి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి ఎల్ఓసీ అందజేత

పేట్‌బషీరాబాద్, మే29 (ఆంధ్రజ్యోతి): సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సుభాష్‌నగర్ డివిజన్, భాగ్యలక్ష్మి కాలనీకి చెందిన కేదారి (41) ఆరోగ్య పరిస్థితి సరిగా లేదని తెలుసుకున్న ఎమ్మెల్యే.. అతని వైద్యం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 2 లక్షలు మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన ఎల్ఓసీని లబ్ధిదారు కుటుంబసభ్యునికి వివేకానంద్ గురువారం అందజేశారు.

దూలపల్లి రోడ్డుకు రతన్ టాటా పేరు పెట్టాలని వినతి

పేట్‌బషీరాబాద్ : జీడిమెట్ల నుంచి దూలపల్లికి వెళ్లే జెఈటీఎల్ రోడ్డుకు రతన్ టాటా పేరును పెట్టాలని సామాజిక కార్యకర్త కోల రవీందర్ ముదిరాజ్, బహదూర్‌పల్లి మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ, వెంకటేశం కోరారు. ఈ మేరకు వారు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను జీడిమెట్ల డివిజన్ దండమూడి ఎన్‌క్లేవ్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. పారిశ్రామికవేత్త రతన్‌టాటా భారత దేశానికి ఎంతో మేలు చేశారని, కరోనా సమయంలో తన యావత్ ఆస్తిని దేశానికి ఇస్తానన్న ఆపద్బాంధవుడు, నిస్వార్థపరుడు అని అన్నారు. ఈ రోడ్డుకు ఆయన పేరు పెట్టి , విగ్రహాన్ని కూడా ఏర్పాటుచేయాలని వినతి పత్రంలో కోరారు.



పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ కుటుంబసభ్యులు

పారిశుధ్య కార్మికులకు చీర, సారె పంపిణీ

కూకట్‌పల్లి, మే 29 (ఆంధ్రజ్యోతి) : పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివని కూకట్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు అన్నారు. గురువారం కార్పొరేటర్ జూపల్లి నివాసంలో శుభ కార్యక్రమంలో భాగంగా కూకట్‌పల్లి సర్కిల్‌లో పనిచేసే పారిశుధ్య కార్మికులకు తన కుటుంబ సభ్యులతో కలిసి చీర, సారె పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, రాత్రింబవళ్లు ఎండా వాన అనకుండా విధులు నిర్వహిస్తూ రోడ్లపై ఉన్న చెత్త ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేస్తున్న కార్మికులను గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి కుటుంబీకులు, జీహెచ్‌ఎంసీ కార్మికులు పాల్గొన్నారు.



ఉత్సవ మూర్తులకు కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

కల్యాణం.. కమనీయం

కేపీహెచ్‌బీకాలనీ, మే 29 (ఆంధ్రజ్యోతి) : సర్దార్‌పటేల్‌నగర్‌లోని వేంకటేశ్వర స్వామి దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిశాయి. వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య శ్రీవార్ల ఉత్సవ మూర్తులకు కల్యాణం నిర్వహించారు. భక్తులు కనులారా వీక్షించి భక్తితో పరవశించి పోయారు.

'సిల్ట్' వాహనాలు ఎక్కడ?

- పూడిక తీసి రోడ్డుపై వేస్తున్న సిబ్బంది
- తరలింపుపై వాహనదారుల నిర్లక్ష్యం
- దుర్వాసనతో స్థానికుల అవస్థలు



రాఘవేంద్ర కాలనీలో తరలింపునకు నోచుకోని పూడిక మట్టి

పేట్‌బషీరాబాద్, మే 29 (ఆంధ్రజ్యోతి): మురుగు నీటి పైప్‌లైన్ల నుంచి తీసిన పూడిక మట్టిని (సిల్ట్)ను ఎప్పటికప్పుడు తరలించాల్సిన వాహనాలు కనిపించడం లేదు. గత ప్రభుత్వ హయాంలో దళిత బంధ్ పథకం పేరుతో గాజులరామారం, కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్లకు చెందిన 8 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ. 10 లక్షల విలువ చేసే సిల్ట్ వాహనాలను అందజేశారు. ఆ వాహనాలను లబ్ధిదారులు జలమండలికి అద్దె ప్రాతిపదికన నడుపుతున్నారు. గల్ఫర్ వాహనాలతో డ్రైనేజీ పైప్‌లైన్ల నుంచి తొలగించిన పూడిక మట్టిని ఈ వాహనాల్లో వేరే ప్రాంతానికి తరలిస్తారు. జీడిమెట్ల డివిజన్ రాఘవేంద్ర కాలనీలో పైప్‌లైన్ నుంచి మూడు రోజుల క్రితం పూడిక తీసి రోడ్డుపై వేశారు. ఇప్పటి వరకు దానిని తరలించకపోవడంతో ఆ మార్గంలో వెళ్లే వారితో పాటు సమీపంలోని ఇంటివారు దుర్వాసనను భరించలేక ఇబ్బంది పడుతున్నారు. సిల్ట్ వాహనాలకు లక్షల్లో బిల్లులు చెల్లిస్తున్న అధికారులు వాటిపై పర్యవేక్షణ లేకపోవడంతో వాటి యజమానాలు సక్రమంగా సిల్ట్ తరలింపు పనులు నిర్వహించడం లేదనే పలు కాలనీల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు డ్రైనేజీ పైప్‌లైన్ల నుంచి తొలగిస్తున్న సిల్ట్‌ను ఎప్పటికప్పుడు తరలించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



టీజేఎఫ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

టీజేఎఫ్ రజతోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

కుత్బుల్లాపూర్, మే 29 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం(టీజేఎఫ్) రజతోత్సవాల పోస్టర్‌ను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గురువారం కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, విజయ్ శేఖర్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి, టీజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతిసాగర్, నాయకులు మహ్మద్ రఫీ, వేణుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మట్టిని తొలగించండి



జీడిమెట్ల డివిజన్ అంగడిపేట కల్లు కాంపౌండ్ సమీపంలోని చౌరస్తాలో అధికారులు సీసీ రోడ్డును వేశారు. ఆ సమయంలో చౌరస్తాలో రాకపోకలు సాగించకుండా సీసీ రోడ్డు చుట్టూ మట్టిని పోశారు. ఈ రోడ్డు వేసి చాలా రోజులైనా ఆ మట్టిని తొలగించకపోవడంతో వాహనదారులు, స్థానికుల రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. అధికారులు ఆ మట్టిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. -(పేట్‌బషీరాబాద్,ఆంధ్రజ్యోతి)



పార్కు స్థలంలో మురుగు నీరు

పార్కు అభివృద్ధిపై నిర్లక్ష్యం

- మురుగునీటితో కంపుకొడుతున్న వైనం
- జెడ్సీ ఆదేశాలు పట్టించుకోని అధికారులు

పేట్‌బషీరాబాద్, మే29 (ఆంధ్రజ్యోతి): పార్కు ఏర్పాటు కోసం కేటాయించిన స్థలం అభివృద్ధికి నోచుకోక మురుగు నీటితో కంపుకొడుతోంది. పార్కు అందుబాటులో లేకపోవడంతో స్థానికులకు ఆహ్లాదం కరువైంది. జీడిమెట్ల డివిజన్‌లోని దండమూడి ఎన్‌క్లేవ్ ఫేజ్-2లో దాదాపు 3 వేల గజాల స్థలాన్ని పార్కు కోసం కేటాయించారు. ఆ స్థలంలో పార్కును అభివృద్ధి చేసేందుకు గత ప్రభుత్వ హయంలో నిధులు మంజూరు కావడంతో రూ. 6 లక్షలు ఖర్చుచేసి అధికారులు పార్కు స్థలానికి మూడు వైపుల ప్రహరీ నిర్మించారు. అయితే, ఆ పార్కు సమీపంలో ఉన్న ఇళ్ల నుంచి వెలువడుతున్న మురుగు నీరు పార్కులో చేరి మడుగును తలపిస్తోంది. ఇటీవల పార్కును అభివృద్ధి చేయాలని జోనల్ కమిషనర్ (జెడ్సీ) అపూర్వ చౌహాన్‌కు స్థానికులు వినతి పత్రం అందజేశారు. దీంతో ఆ ప్రాంతాన్ని సందర్శించిన జోనల్ కమిషనర్ .. మురుగు నీరు పార్కు స్థలంలోకి రాకుండా పక్క నుంచి వెళ్లేలా ప్రత్యేక పైప్ లైన్ వేయాలని సర్కిల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అయితే, జెడ్సీ ఆదేశాలను అమలు చేయకుండా అధికారులు చోద్యం చూస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రజలకు ఆహ్లాదాన్ని పంచాల్సిన పార్కు అందవికారంగా తయారవుతున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని వారు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికా రులు స్పందించి, పార్కు స్థలంలో మురుగు నీరు చేరకుండా చర్యలు తీసుకోవడంతో పాటు పార్కును అభివృద్ధి చేయాలని దండమూడి ఎన్‌క్లేవ్ ఫేజ్-2 వాసులు కోరుతున్నారు.

కారు బీభత్సం.. తప్పిన ప్రమాదం



స్తంభాన్ని ఢీకొన్న కారు

హైదర్‌నగర్, మే 29 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివేకానందనగర్‌లో బుధవారం అర్ధరాత్రి కారు బీభత్సం సృష్టించింది. వివేకానందనగర్ చిత్తారమ్మ ఆలయం వైపు నుంచి నిస్సాన్ సన్నీ కారు వేగంగా వెళ్తూ అదుపుతప్పి వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ ప్రహరీని అనుకుని ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. దీంతో స్తంభం విరిగిపోయింది. కారులోని బెలూన్లు తెరుచుకోవడంతో డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తికి ఎటువంటి గాయాలు కాలేదని, కారును అక్కడే వదిలి పరారయ్యాడని స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న విద్యుత్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని స్తంభాన్ని మార్చి విద్యుత్‌ను పునరుద్ధరించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్రవాహనం ఢీకొని మహిళ మృతి



బాలకిష్టమ్మ మృతదేహం

హైదర్‌నగర్, మే 29 (ఆంధ్రజ్యోతి): రోడ్డు దాటుతున్న మహిళను వేగంగా వచ్చిన ద్విచక్రవాహనం ఢీకొనడంతో తీవ్రగాయాలపాలైన ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. కూకట్‌పల్లి ఎల్లమ్మ బండలో భీమయ్య, భార్య బాలకిష్టమ్మ నివాసం ఉంటున్నారు. భార్య కేపీహెచ్‌బీ కాలనీలోని ఓ హాస్టల్ పనిచేస్తుంది. గురువారం ఉదయం పని నిమిత్తం ఎల్లమ్మబండ నుండి కేపీహెచ్‌బీ కాలనీకి వచ్చి రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన ద్విచక్రవాహనం ఆమెను ఢీకొట్టింది. తీవ్ర గాయాలపాలైన బాల కిష్టమ్మను సమీపంలోని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతిరాలి భర్త ఫిర్యాదు మేరకు ద్విచక్రవాహనం నడుపుతున్న సైఫ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమంగా మద్యం విక్రయం: ఇద్దరిపై కేసు

పేట్‌బషీరాబాద్, మే 29(ఆంధ్రజ్యోతి) : అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిపై పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... జీడిమెట్లలోని వెన్నెలగడ్డ, జయరామ్‌నగర్‌ల్లో ఇంట్లో అక్ర మంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 36 లీటర్ల వివిధ బ్రాండ్లకు చెందిన మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొని వీరిపై కేసు నమోదు చేశారు.

బీఆర్ఎస్ నాయకుడి ముందస్తు అరెస్ట్

దుండిగల్, మే 29 (ఆంధ్రజ్యోతి) : బాచుపల్లిలో జరిగిన జైహింద్ సభకు ఆటంకం కలిగిస్తారనే సమాచారంతో దుండిగల్ పోలీసులు బీఆర్ఎస్ నేతలను ముందస్తు అరెస్ట్ చేశారు. దుండిగల్ తండాకు చెందిన బీఆర్ఎస్వీ నాయకుడు కొర్ర ప్రవీణ్‌నాయక్‌ను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేయించడం కాదని, త్వరలోనే ప్రజలే వారిని అడ్డుకునే రోజులు దగ్గర పడ్డాయన్నారు. సభ అనంతరం పోలీసులు ప్రవీణ్‌నాయక్‌ను సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.



సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

పీజేఆర్‌నగర్‌లో సీసీ రోడ్డు పనుల పరిశీలన

హైదర్‌నగర్, మే 29(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని పీజే ఆర్‌నగర్ కాలనీలో రూ.15లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ గురువారం పరిశీలించారు. కాలనీలో ఇళ్లు తక్కువ ఎత్తులో ఉండటం వల్ల రోడ్డు నిర్మిస్తే హైట్ పెరిగి వర్షాకాలంలో ఇబ్బంది అవుతుందని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన కార్పొరేటర్ వరదనీరు ఇళ్లలోకి చేరకుండా జాగ్రత్తలు తీసుకొని సీసీరోడ్డు నిర్మించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీరోడ్డు పనులు నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈ శ్రావణి, సమ్మారెడ్డి, మల్లేష్, ముజీబ్, ఫారూఖ్, ఖలీమ్, రాజుగౌడ్, శ్రీను, వర్క్‌ఇన్‌స్పెక్టర్ రవికుమార్, కాలనీవాసులు పాల్గొన్నారు.

జైహింద్ సభకు తరలిన నాయకులు

హైదర్‌నగర్, మే 29(ఆంధ్రజ్యోతి): జైహింద్ సభకు ఆల్విన్‌కాలనీ డివిజన్ నుంచి కాంగ్రెస్ నాయకులతో కలిసి కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ తరలివెళ్లారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్‌ను రాజకీయంగా వాడుకుంటున్న బీజేపీని ఎండగట్టడం, సైనికులకు సంఘీభావం తెలపడమే లక్ష్యంగా ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు సీఎం రేవత్‌రెడ్డి జైహింద్ యాత్రకు పెద్ద సంఖ్యలో తరలివెళ్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మూడో అంతస్తు పైనుంచి పడి కార్మికుడి మృతి

మియాపూర్, మే 29(ఆంధ్రజ్యోతి): నిర్మాణంలో ఉన్న ముడంతస్తుల భవనం పై నుంచి కిందపడి కార్మికుడు మృతిచెందాడు. ఈ సంఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మియాపూర్ మదీనగూడలో నిర్మాణంలో ఉన్న భవనలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బికెన్(21) కార్మికుడిగా పనిచేస్తున్నాడు. భవన మూడో అంతస్తులో పని చేస్తుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. నిర్మాణంలో ఉన్న భవన యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అక్రమంగా మద్యం విక్రయం- ఇద్దరిపై కేసు

పేట్‌బషీరాబాద్, మే 29(ఆంధ్రజ్యోతి) : అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిపై పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... జీడిమెట్లలోని వెన్నెలగడ్డ, జయరామ్‌నగర్‌ల్లో ఇంట్లో అక్ర మంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 36 లీటర్ల వివిధ బ్రాండ్లకు చెందిన మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొని వీరిపై కేసు నమోదు చేశారు.

ద్విచక్రవాహనం ఢీకొని మహిళ మృతి



మృతిచెందిన బాలకిష్టమ్మ

హైదర్‌నగర్, మే 29 (ఆంధ్రజ్యోతి): రోడ్డు దాటుతున్న మహిళను వేగంగా వచ్చిన ద్విచక్రవాహనం ఢీ కొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందింది. కూకట్‌పల్లి ఎల్లమ్మ బండలో భీమయ్య, భార్య బాల కిష్టమ్మ నివాసం ఉంటున్నారు. భార్య కేపీహెచ్‌బీ కాలనీలోని ఓ హాస్టల్ పనిచేస్తుంది. గురువారం ఉదయం పని నిమిత్తం ఎల్లమ్మబండ నుంచి కేపీహెచ్‌బీ కాలనీకి వచ్చి రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన ద్విచక్రవాహనం ఆమెను ఢీకొట్టింది. తీవ్ర గాయాలపాలైన బాల కిష్టమ్మను స్థానికులు సమీపంలోని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందింది. మృతిరాలి భర్త ఫిర్యాదు మేరకు ద్విచక్రవాహనం నడుపుతున్న సైఫ్ పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రేమిస్తున్నా.. నాకు నువ్వు కావాలి

● గృహిణికి మెసేజ్ పెట్టిన వ్యక్తిపై కేసు

బంజారాహిల్స్, మే 29 (ఆంధ్రజ్యోతి): 'ప్రేమిస్తున్నాను.. నాకు నువ్వు కావాలి' అంటూ గృహిణికి మెసేజ్ పెట్టిన వ్యక్తిపై కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీనగర్‌కాలనీ ప్రగతినగర్‌లో నివసించే గృహిణి బంజారాహిల్స్ రోడ్డు నెంబర్.10లో బోటిక్ నిర్వహిస్తుంది. ఈమె కుమారుడు జూబ్లీహిల్స్‌లోని ఓ పాఠశాలలో చదువుతున్నాడు. అదే పాఠశాలలో దీక్షిత్ చదువుతున్నాడు. గృహిణి కుమారుడికి దీక్షిత్ తన తండ్రి మురళి నెంబర్‌తో తరచూ ఫోన్ చేసేవాడు. కొన్నిరోజుల తర్వాత మురళి గృహిణికి ఫోన్ చేస్తూ దీక్షిత్ చదువు గురించి మాట్లాడేవాడు. ఈనెల 17న ఆమె విధులు ముగించుకొని ఇంటికి వస్తుండగా మురళి అడ్డుపడి మాట్లాడేందుకు ప్రయత్నించాడు. తప్పించుకున్న గృహిణి అతడి ఫోన్ నెంబర్‌ను బ్లాక్ చేసింది. మరుసటి రోజు మురళి ఆమెను కలిసి మరోసారి ఇబ్బంది పెట్టను అని చెప్పడంతో అన్ బ్లాక్ చేసింది. కాగా, ఈనెల 27న ఆమె ఫోన్‌కు 'నేను నిన్ను ప్రేమిస్తున్నాను.. నాకు నువ్వు కావాలి' అంటూ మురళి ఇంగ్లి‌ష్‌లో మెస్సేజ్ పెట్టినట్లు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. మురళిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వీటికి మోక్షం లేదా..?

చందానగర్ పీఎస్‌లో తుప్పుపడుతున్న వాహనాలు



చందానగర్ పోలీస్‌స్టేషన్ వెనుక ఉన్న పాత వాహనాలు



చందానగర్ పీజేఆర్ స్టేడియంలో ఉన్న పాత వాహనాలు

చందానగర్, మే 29(ఆంధ్రజ్యోతి): చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ నేరాల్లో పోలీసులకు పట్టుబడిన వాహనాలు, ఎండకు ఎండి వానకు తడిసి తుప్పుపట్టి పోతున్నాయి. కొన్ని వాహనాల రంగు మారాయి. మరి కొన్ని వాహనాల చక్రాలు భూమిలోకి దిగిపోతున్నాయి. పోలీస్‌స్టేషన్ వెనుక గల ఓ ఖాళీ ప్రాంతంలో, చందానగర్ పీజేఆర్ స్టేడియంలో మరికొన్ని వాహనాలను పోలీసులు ఉంచారు. ఈ వాహనాలు 10 సంవత్సరాల నుంచి ఇక్కడే ఉండడంతో పనికి రాకుండా పోతున్నాయి. వాహనాల రంగుమారడంతో వాటిని గుర్తుపట్టలేని స్థితి నెలకొంది. దీర్ఘకాలంగా ఒకేచోట వాహనాలు ఉండడంతో వాటి చుట్టూ పిచ్చిమొక్కలు మొలిచాయి. వాటిలోంచి పాములు, తేళ్లు ఇళ్లలోకి వస్తున్నాయని పరిసర ప్రాంత వాసులు బయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వాహనాలను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా

వివిధ నేరాల్లో పోలీసులకు పట్టిబడిన వాహనాలు పోలీసుస్టేషన్ వెనుక, చందానగర్ పీజేఆర్ స్టేడియంలో ఉన్నాయి. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా.

- విజయ్, చందానగర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్



స్తంభాన్ని ఢీకొన్న కారు

కారు బీభత్సం

హైదర్‌నగర్, మే 29 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధి వివేకానందనగర్‌లో బుధవారం అర్ధరాత్రి కారు బీభత్సం సృష్టించింది. వివేకానందనగర్ చిత్తారమ్మ దేవాలయం వైపు నుంచి నిస్సాన్ సన్నీ కారు వేగంగా వెళ్తూ అదుపుతప్పి వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ ప్రహరీని అనుకుని ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో స్తంభం విరిగిపోయింది. కారులో బెలూన్లు తెరుచుకోవడంతో డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తికి ఎటువంటి గాయాలు కాలేదని స్థానికులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తి కారును అక్కడే వదిలేసి పరారయ్యాడు. సమాచారం అందుకున్న విద్యుత్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని స్తంభాన్ని మార్చి విద్యుత్‌ను పునరుద్ధరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

శేరిలింగంపల్లిని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

● ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



మియాపూర్‌లో భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

మియాపూర్, మే 29(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నానని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని ఫ్రెండ్స్ కాలనీ, ఎఫ్‌సీఐకాలనీ, ఆధిత్యనగర్, జేపీనగర్, ఏఎస్ రాజునగర్ కాలనీలో రూ.85లక్షల వ్యయంతో నిర్మించనున్న భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు ఎమ్మెల్యే కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, జలమండలి అధికారులతో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భూగర్భ డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం మొదటి ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం నారాయణ, డీజీఎం అమీరుద్దీన్, మేనేజర్ సునీత, నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు శంకుస్థాపన

భెల్‌కాలనీ, మే 29 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని భారతీనగర్ డివిజన్ ఎంఐజీకాలనీలో రూ.93 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఐజీకాలనీలో రోడ్లు, డ్రైనేజీ పైప్‌లైన్లు వేశామని తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని ఆయన అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మోహన్‌గౌడ్, కాలనీ నాయకులు భాస్కర్, చిన్నా, తిలావత్, శ్రీనివాస్, రాజుకాలనీ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ కోర్టు ప్రారంభం

భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజీకాలనీలో గల సంకల్ప్ గ్రౌండ్స్‌లో రూ.23.50 లక్షల సీడీపీ నిధులతో నిర్మించిన బ్యాడ్మింటన్ కోర్టును ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రీడాకారులతో కలిసి కొద్దిసేపు బ్యాడ్మింటన్ ఆడి ఉత్సాహంగా గడిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మోహన్‌గౌడ్, కాలనీనాయకులు భాస్కర్, చిన్నా, తిలావత్, సంకల్ప్ గ్రౌండ్ అసోసియేషన్ ప్రతినిధులు వెంకట్‌రెడ్డి, కృష్ణయ్య, సత్యనారాయణ, కోచ్ వెంకటరమణ, కాలనీ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ, బస్తీ దవాఖానా భవనాలకు శంకుస్థాపన

గచ్చిబౌలి, మే 29 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ డివిజన్ అంజయ్యనగర్‌లో పిల్లల కోసం అంగన్‌వాడీ కేంద్రం, బస్తీ దవాఖానా భవనాలకు కార్పొరేటర్ షేక్ అమీద్‌పటేల్‌తో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



లలితారాణికి నియామక పత్రం అందజేస్తున్న రాంచందర్‌యాదవ్

బీసీ సంక్షేమ సంఘం మండల కన్వీనర్‌గా లలితారాణి

గచ్చిబౌలి, మే 29 (ఆంధ్రజ్యోతి): బీసీ సంక్షేమ సంఘం శేరిలింగంపల్లి కన్వీనర్‌గా లలితారాణిని నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి రాంచందర్‌యాదవ్ తెలిపారు. గురువారం శేరిలింగంపల్లి నేతాజీనగర్ బీసీ సంఘం మండల సమావేశంలో ఆమెకు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి రాంచందర్‌యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామం, బస్తీ, కాలనీ, మండలం, నియోజకవర్గం, జిల్లాల వారీగా బీసీ సంక్షేమ సంఘం కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా శేరిలింగంపల్లి మండల పూర్తి కమిటీని త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు రమేష్‌యాదవ్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు నర్సింగ్ ముదిరాజ్, మహిళలు పాల్గొన్నారు.



శ్రీవార్ల ఉత్సవ మూర్తులకు కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

కల్యాణం కమనీయం

కేపీహెచ్‌బీకాలనీ, మే 29 (ఆంధ్రజ్యోతి) : సర్దార్‌పటేల్‌నగర్‌లోని వేంకటేశ్వర స్వామి దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిశాయి. వేద పండితుల మంత్రోచ్చరణాల మధ్య శ్రీవార్ల ఉత్సవ మూర్తులకు కల్యాణం నిర్వహించారు. భక్తులు కనులారా వీక్షించి భక్తితో పరవశించి పోయారు.

ఇక ట్రాఫిక్ కష్టాలు తీరినట్టే

లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి నాలా నిర్మాణ పనులు పూర్తి ● నాలుగు రోజుల్లో వాహనాల రాకపోకలు కొనసాగే అవకాశం



పూర్తయిన రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద డ్రైన్స్ బాక్స్ నిర్మాణ పనులు

చందానగర్, మే 29 (ఆంధ్రజ్యోతి): లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి నాలా నిర్మాణ పనులు పూర్తయ్యాయి. దీంతో ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. అండర్ బ్రిడ్జి వద్ద వరద నీటికి అవుట్ లెట్ సరిగా లేకపోవడంతో మీటర్ లోతు వరకు బ్రిడ్జిలో నీరు నిల్వ ఉంటుంది. భారీ వర్షం కురిస్తే బ్రిడ్జి నిండిపోతుంది. దీంతో రాకపోకలు సాగించే వారు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఎక్కువగా ఐటీ రంగంలో పనిచేసే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు రాకపోకలు సాగిస్తుంటారు. వాహనదారులు గంటల తరబడి రోడ్డుపైనే నిలిచి ఉండేపరిస్థితి. ప్రత్యామ్నాయంగా నల్లగండ్ల పై వంతెన ద్వారా వెళ్తే ట్రాఫిక్ రద్దీ. దీంతో వాహన చోదకులు తీవ్ర అవస్థలు పడుతుండేవారు. సమస్య తీవ్రంగా ఉండడంతో నగర మేయర్, జీహెచ్‌ఎంసీ కమిషనర్, సైబరాబాద్ కమిషనర్ పలుమార్లు పరిశీలించారు. ట్రాఫిక్ కష్టాలను తీర్చేందుకు అధికారులు గతేడాది రూ.4 కోట్లతో డ్రైన్ బాక్స్ నిర్మాణ పనులను ప్రారంభించారు. డ్రైన్ బాక్స్ నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న మురుగు నీటిని, హుడాకాలనీ నుంచి వస్తున్న మురుగు నీటిని రైల్వే అండర్ బ్రిడ్జి కింద ఒక వైపు నుంచి మళ్లించి, మరో వైపు పనులు చేశారు. పనులు ఓవైపు జరిగితే మరోవైపు వాహనాలను అనుమతించారు. ప్రస్తుతం రెండు వైపులా పనులు పూర్తయ్యాయి. దీంతో ట్రాఫిక్ కష్టాలు తొలగిపోయినట్లే. నాలుగు రోజుల్లో అధికారికంగా రైల్వే అండర్ బ్రిడ్జి నుంచి వాహనాల రాకపోకలు కొనసాగే అవకాశం ఉంది.

రోడ్డు ఇలా నడిచేదెలా..?



చందానగర్ నుంచి హఫీజ్‌పేట వెళ్లే మంజీరా రోడ్డు దుస్థితి

గచ్చిబౌలి, మే 29 (ఆంధ్రజ్యోతి): చందానగర్ సర్కిల్ పరిధిలోని మంజీరా రోడ్డు మరీ దారుణంగా తయారైది. హఫీజ్‌పేట నుంచి లింగంపల్లికి వివిధ పనుల నిమిత్తం వచ్చే వారంతా మంజీరా రోడ్డుగుండా రాకపోకలు సాగిస్తారు. ఈ రోడ్డు పూర్తిగా గుంతలమయమై వర్షపునీరు నిలువడంతో పాదచారులు కూడా నడిచే పరిస్థితి లేదని బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై ప్రతి సోమవారం ప్రజావాణిలో జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

రూ.కోట్ల స్థలానికి ఎసరు?

● హౌసింగ్‌బోర్డు స్థలంలో ప్రైవేట్ ప్రాజెక్ట్‌కు 40 అడుగుల రోడ్డు
● రూ.28 కోట్ల విలువ చేసే స్థలం ప్రైవేటు బిల్డర్‌కు అప్పగించే ప్రయత్నాలు
● ఇక్కడ రోడ్డు వదిలేస్తే రెండెకరాల స్థలం వృథానే



రోడ్డు కోసం చూపిస్తున్న రూ.28 కోట్ల విలువ చేసే హౌసింగ్‌బోర్డు స్థలం



బ్లాకులుగా నిర్మిస్తున్న రెసిడెన్షియల్ ప్రాజెక్టులు

కేపీహెచ్‌బీకాలనీ, మే 29 (ఆంధ్రజ్యోతి): పైరవీ చేస్తే చాలు. ఎంత విలువైన స్థలం అయినా పువ్వుల్లో పెట్టి ఇచ్చేస్తారా ? కైత్లాపూర్ సమీపంలోని సర్వే నంబర్ 939లో రోడ్డు కోసం సుమారు రూ.28 కోట్లు విలువ చేసే 2800 గజాల స్థలం ఓ ప్రైవేటు బిల్డర్‌కు అప్పనంగా అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఏపీ ప్రభుత్వంతో సన్నిహితంగా ఉండే ఓ బిల్డర్ సర్వే నంబర్ 988లో నాలుగు, ఐదు బ్లాకులుగా రెసిడెన్షియల్ ప్రాజెక్టు కోసం ఈ ఏడాది ఏప్రిల్ 8న జీహెచ్‌ఎంసీ నుంచి అనుమతులు పొందారు. ఆ ప్రాజెక్టుకు దారి మాత్రం హౌసింగ్‌బోర్డుకు ఉన్న రెండు ఎకరాల స్థలం మధ్యలో 40 అడుగుల రోడ్డు చూపడం గమనార్హం. ఆలస్యంగా మేల్కొన్న హౌసింగ్‌బోర్డు అధికారులు జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌ను ఆశ్రయించారు.

రెండు ఎకరాల స్థలం వృథానే

ఉమ్మడి ఏపీహెచ్‌బీలో ఉన్న స్థలం కావడంతో దీనిపై సంబంధిత అధికారులు పెద్దగా దృష్టి సారించకపోవడంతో దీనిపై బడా బిల్డర్లు కన్నేశారు. కైత్లాపూర్ ఆర్వోబీ నుంచి కాముని చెరువు ఆనుకొని ఉన్న స్థలంలో నివాస గృహ సముదాయాలకు శ్రీకారం చుట్టారు. చుట్టూ హౌసింగ్‌బోర్డు స్థలం ఉండటంతో సదరు స్థలంలో నిర్మించే భవనాలకు అనుమతి ఉండదన్న విషయం వారికి ముందే తెలుసు. అధికారులకు ముందే సమాచారం ఇచ్చి అనుమతులకు పోయినట్లు తెలిసింది. జీహెచ్‌ఎంసీ హెడ్ ఆఫీస్ నుంచి అనుమతులు పొందారని సాకుగా చూపించి ఆ ప్రాజెక్టువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అక్కడ రోడ్డు మూసేస్తున్నారని ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్న రెండు అపార్‌మెంట్స్ వాసుల చేత కోర్టును ఆశ్రయించేలా చేయడంలో కూడా ఇక్కడి అధికారులే కీలకంగా వ్యవహరించారన్న ఆరోపణలున్నాయి. జూన్ 11న ఇదే ప్రాంతంలోని ఓ స్థలాన్ని హౌసింగ్‌బోర్డు వేలం వేసేందుకు ప్రకటన జారీ చేశారు. గజం లక్ష రూపాయలుగా నిర్ణయించారు. ప్రస్తుతం రోడ్డు కోసం వదిలేసే స్థలం కనీస ధర లక్ష కాగా గరిష్ఠంగా రూ.2లక్షల వరకు ఉండవచ్చు. 120 అడుగుల రోడ్డుకు ఆనుకొని ఉన్న స్థలం వేలం వేస్తే హాట్‌కేక్‌లా అమ్ముడుపోతుందని అధికారులకు తెలుసు. కానీ దీన్ని ముక్కలుగా చేసి బిల్డర్లు, కబ్జాదారులకు మేలు చేసేందుకు హౌసింగ్‌బోర్డులో కుట్ర జరుగుతుందా అనే అనుమానాలు లేకపోలేదు. ప్రస్తుతం కోర్టు మెట్లు ఎక్కిన వారికి సకాలంలో ఆన్సర్ ఇవ్వకుండా జాప్యం జరిగిందన్న ఆరోపణలు ఉన్నాయి. సదరు భవన నిర్మాణదారుడి అనుమతులు రద్దు చేయలేక ఏదో సాకు చూపించి హౌసింగ్‌బోర్డు స్థలాన్ని జీహెచ్‌ఎంసీకి అప్పగించే కుట్ర జరుగుతుందనే వార్త షికార్లు కొడుతోంది. ఇదే జరిగితే రూ.100 కోట్లు విలువ చేసే స్థలాలను ఇన్‌డైరెక్ట్‌గా కబ్జాదారులకు అప్పగించినట్లే.

కోర్టు పరిధిలో ఉంది

హౌసింగ్‌బోర్డు స్థలంలో రోడ్డు చూపించి రెసిడెన్షియల్ ప్రాజెక్టుకు జీహెచ్‌ఎంసీ నుంచి అనుమతి పొందింది వాస్తవమే. దీనిపై కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు కూడా చేశాం. రోడ్డు క్లోజ్ చేసేందుకు మేము పనులు ప్రారంభించే క్రమంలో స్థానికంగా నివాసం ఉండే వారు కోర్టుకు వెళ్లారు. జూన్ 10న విచారణకు వస్తుంది.. అక్కడ ఇచ్చే తీర్పుకు అనుగుణంగా తదుపరి కార్యాచరణ ఉంటుంది.

- కిరణ్‌బాబు, ఈఈ, వెస్ట్రన్ డివిజన్, టీజీహెచ్‌బీ

శాఖల మధ్య సమన్వయం ఏది?

ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన అధికారులు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. మూడు నెలల క్రితం అధికారుల కళ్లుగప్పి అనుమతి పొందిన బిల్డర్‌పై యాక్షన్ తీసుకోవడంలో తాత్సారం చేయడం వెనక ఉన్న మతలబేంటి? జీహెచ్‌ఎంసీ మూసాపేట్ సర్కిల్, టీజీహెచ్‌బీ వెస్ట్రన్ డివిజన్ అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

గంజాయి స్వాధీనం

యూసుఫ్‌గూడ, మే 29 (ఆంధ్రజ్యోతి): మధురానగర్ పోలీసులు ఇద్దరు వ్యక్తుల నుంచి ఒక గ్రాము గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కార్మికనగర్‌కు చెందిన షేక్ సోహెల్, జవహర్‌నగర్‌కు చెందిన బోయిన్ సతీష్ యూసుఫ్‌గూడ బస్తీ సులబ్ కాంప్లెక్స్ వద్ద అనుమానాస్పదంగా రాత్రి గస్తీ తిరుగుతున్న పోలీసులకు తారసపడ్డారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని విచారించగా, గంజాయి తాగుతున్నామని అంగీకరించారు. దీంతో వారి నుంచి ఒక గ్రామ్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.